News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :249 | ఖమ్మం | ఆదివారం అక్టోబర్ 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

### పార్టీ నేతలకు హీరో విజయ్ ఆదేశం



- ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని టీవీకే నిర్ణయం
- కరూర్ తొక్కిసలాట మృతులకు నివాళిగా ఈ పిలుపు
- పార్టీ శ్రేణులు ఎవరూ సంబరాలు జరుపుకోవద్దని కోరిన విజయ్
- గత నెలలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది దుర్మరణం
- ప్రస్తుతం ఈ ఘటనపై సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణ
- మృతుల కుటుంబాలకు విజయ్ రూ. 20 లక్షల పరిహారం ప్రకటన

వివరాలు 2లో..









# తెలంగాణ బంద్ ప్రశాంతం..

## బీసీ జేఏసీ బంద్ సక్సెస్

## ట్యాంక్ బండ్‌పై బైఠాయించిన మంత్రులు

- బైక్ ర్యాలీలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆందోళన
- సత్తుపల్లిలో మంత్రి తుమ్మల, సికింద్రాబాద్ లో కొండా సురేఖ నిరసన
- ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఖైరతాబాద్లో ఆటో ర్యాలీ
- బర్కత్ పురాలో ఆర్ కృష్ణయ్య, పాయల్ శంకర్ నిరసన
- ఆర్టీసీ క్రాస్ రోడ్డులో బీఆర్ఎస్ మాజీ మంత్రుల ఆందోళన



## రోడ్డెక్కని బస్సులు తెరుచుకోని షాప్‌లు

- రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, మిన్నంటిన నిరసనలు
- బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్





## బీసీ బంద్ లో కవిత కొడుకు.. రోడ్డుపై ప్లకార్డుతో నిరసన

బీసీల బంద్ కు మద్దతుగా ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత. దాదాపు 100 మందితో మానవహారం నిర్వహించారు. చౌరస్తాలో తన కొడుకు ఆదిత్యతో పాటు రోడ్డుపై బైఠాయించి బీసీ బిల్లుకు మద్దతుగా నినాదాలు చేశారు కవిత. బీసీ బిడ్డలు

వివరాలు 2లో..

## ఏఐ రెండంచుల కత్తి... మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం

### ఎంఐటీ నిపుణుడి హెచ్చరిక




- ఏఐని మంచి, చెడు రెండింటికీ వాడొచ్చన్న ఎంఐటీ నిపుణుడు నీల్ థాంప్సన్
- ఏఐ ఎప్పుడూ 100 శాతం కచ్చితమైనది కాదని వ్యాఖ్య
- యుద్ధాల్లో ఏఐ వాడకంపై నియంత్రణ లేకపోతే పెను ముప్పు తప్పదని హెచ్చరిక

వివరాలు 2లో..

హైదరాబాద్ శిల్పకళా వేదికలో

## కొలువుల పండుగ..

### సీఎం చేతుల మీదుగా.. అభ్యర్థులకు గ్రూప్ 2 నియామక పత్రాలు



- గత పాలకుల అవినీతి, అక్రమాలను వారి కుటుంబ సభ్యులే బయటపెడుతున్నారు
- టీజీపీఎస్సీ ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్నాం
- తల్లిదండ్రుల బాగోగులు చూడకుంటే వేతనంలో కోత
- 10-15% వారి ఖాతాల్లో వేస్తాం
- గ్రూప్-2 అధికారుల నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి

గతంలో పాలకులు ఏ విధంగా దోపిడీ, అవినీతి చేశారో.. వారి కుటుంబసభ్యులే చెబుతున్నారు... ఆ కుటుంబ పాపాల పుట్ట పగులుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు వారంతా క్షేత్రస్థాయిలో సెంటిమెంటు రగిల్చి బతకాలనుకుంటున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయలేదన్నారు. ప్రజాపాలనలో కొలువుల పండగలో భాగంగా హైదరాబాద్ శిల్పకళా వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రూప్-2 నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జీవితంలో పుట్టినరోజు ఎంత ముఖ్యమో...ఉద్యోగ నియామక రోజూ అంతే. నియామక పత్రం అంటే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల బాధ్యత, భవిష్యత్తు అప్పగిస్తున్నట్లు. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న గ్రూప్-2 ఉద్యోగులు రానున్న 35 ఏళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలి.

వివరాలు 2లో..

## ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లైనా కొందరు అధికారుల తీరులో మార్పు రాలేదు

- సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
- కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు



:ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతు న్నా, కొందరు అధికారుల పనితీరులో మార్పు రావడంలేదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.
అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని హితవు పలికారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని ఆయన అన్నారు.ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. కీలకమైన ఫైళ్లు, పనులు ఎక్కడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టేందుకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి అధికారులు ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు.

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

- లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్
- భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య




పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శిం చారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్

- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసిన పద్మశ్రీ దర్శనం మొగులయ్య
- కంటి చూపు సమస్య.. వైద్యానికి కేటీఆర్ పూర్తి భరోసా
- హయత్‌నగర్ ఇంటి స్థలం వివాదంపై రంగారెడ్డి కలెక్టర్‌కు ఫోన్

వివరాలు 2లో..

పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ కిన్నెర వాద్య కళాకారుడు దర్శనం మొగులయ్యకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆరోగ్యం, ఇంటి స్థలం సమస్యలతో ఇబ్బంది పడుతున్న మొగులయ్యకు అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ





# స్తంభించిన తెలంగాణ

బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ జేఏసీ చేపట్టిన బంద్ రాష్ట్ర వ్యా ప్తంగా సాగుతోంది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటిస్తు న్నాయి. బంద్ నేపథ్యంలో సికింద్రాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్ నుంచి వివిధ ప్రాం తాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి కొండా సురేఖ సికింద్రాబాద్లో జరిగిన బంద్లో పా ల్గొన్నారు. మరోవైపు ఎంజీబీఎస్ లోనూ బస్సులు కనిపించలేదు. ఎల్బీ నగర్ అంబే ద్కర్ విగ్రహం వద్ద బీసీ నాయకులు మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మాజీజస్టిస్ ఈశ్వరయ్య నిరసన వ్యక్తం చేశారు. దిల్ సుఖ్ నగర్ లో బీసీ సంఘాల నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కామా రెడ్డి జిల్లా వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజ ర్వేషన్లు డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్తో హొటళ్లు, దుకాణాలు మూతపడ్డాయి. జిల్లా కేంద్రంలో జేఏసీ నాయకులు బైఠాయించి బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. సత్తుపల్లిలో బీసీ బంద్కు మద్దతుగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

## బీసీ బంద్ లో కవిత కొడుకు.. రోడ్డుపై ప్లకార్డుతో నిరసన

- మొదటి పేజి తరువాయి

తమ జనాభాకి అనుకూలంగా రిజర్వేషన్లు అడుగుతున్నారని.. త్యాగాలు లేకుంటే బీసీ బిల్లు వచ్చే ప్రశ్న లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీజేపీ ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కవిత. బీజేపీ ఎంపీల ఇండ్లను ముట్టడించి.. రాజీనామాకు ఒత్తిడి చేస్తామన్నారు. 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీజేపీనే అడ్డుపడుతుందన్న విషయాన్ని బీసీ బిడ్డలు గుర్తించాలని అన్నారు.తన కొడుకుతో పాటు తమ కుటుంబమంతా బీసీలకు అండగా ఉంటామని..అందుకే తన కుమారుడితో కలిసి ధర్నాలో పాల్గొన్నట్లు చెప్పారు కవిత. బీసీలకు మద్దతు ఇస్తున్నామంటూనే అన్ని పార్టీలు మభ్యపెడుతున్నాయని విమర్శించారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ బంద్ కు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. 42 శాతం బిల్లును తక్షణమే అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలన్నారు.

# హైదరాబాద్ శిల్పకళా వేదికలో కొలువుల పండుగ..

- మొదటి పేజి తరువాయి

దీపావళికి 48 గంటల ముందే ఉద్యోగాలు పొందిన వారి తల్లిదండ్రులు, కుటుంబాల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం.

### సోషల్ మీడియాతో బురదజల్లే యత్నం

పదేళ్లు పరిపాలన చేసిన వారు కేసులు వేస్తూ నియామకాలకు అడ్డుపడుతున్నారు. అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియాలో పెట్టుబడులు పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఫాంహౌస్లో ఎకరానికి రూ.కోటి పండించే విద్యను తెలంగాణ రైతులకు ఆనాటి పాలకులు ఎందుకు నేర్పలేదు. అప్పటి ప్రభుత్వంలో సీఎం, ఐటీ, ఆర్థిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రులుగా ఎవరున్నారు? ఇప్పుడు ఆర్థిక, స్పీకర్, కార్మికశాఖ మంత్రిగా ఎవరున్నారు? గ్రామీణ ప్రాంతాలు, దళిత వాడల్లో పెరిగిన వారు అధికారంలో ఉన్నారు. సీతక్క, కొండా సురేఖ ప్రభుత్వంలో భాగస్వాములై ఉన్నారు. కానీ అప్పట్లో కరీంనగర్ పార్లమెంటు స్థానంలో ఓడిన పెద్దాయనకు ప్రణాళిక విభాగం వైస్చైర్మన్గా, ఎంపీగా ఓడిన మరొకరికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. 2017 గ్రూప్–2 తర్వాత 2023 వరకు మరో నోటిఫికేషన్ రాకపోవడానికి కారణం ఏమిటి? ఉమ్మడి రాష్ట్రంలో 2011లో గ్రూప్–1 నోటిఫికేషన్ వస్తే.. 2025లో ప్రకటన ఇచ్చి 20 రోజుల క్రితం 562 మందికి నియామకపత్రాలిచ్చాం. గత పాలకులు పరీక్షలు నిర్వహించలేదు. ప్రశ్నపత్రాలు పల్లీ, బఠాణీల్లా అమ్ముతున్నా పట్టించుకోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో కలుషిత ఆహారం తింటే పైశాచిక ఆనందం పొందుతున్నారు.

### త్వరలో గ్రూప్–3 నియామకాలు

మట్టిలో మాణిక్యాలను టీజీపీఎస్సీ ద్వారా వెలికితీసి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంది. గ్రూప్–1 పరీక్షల సందర్భంగా ఎన్నోరకాల చిక్కులు సృష్టించారు. చౌకబారు విమర్శలు చేశారు. సీఎం రేవంత్రెడ్డి ఒక్కో ఉద్యోగానికి రూ. 2–3 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. ఎంపికైన నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు “మాకు గుడిసే లేదు. కోటి ఎప్పుడైనా చూశామా అని కంటతడి పెట్టుకున్నారు’. చిక్కుముళ్లు విప్పాలన్న సంకల్పంతో అడ్డంకులు అధిగమించి ఇదే వేదికగా నియామక పత్రాలు అందించాం. గ్రూప్–1లోని అభ్యర్థులు గ్రూప్–2లోనూ ఎంపికయ్యారు. గ్రూప్–2లో తదుపరి ర్యాంకులు వచ్చిన వారు ఉద్యోగాలు కోల్పోకుండా..తొలుత గ్రూప్–1 నియామకాలు పూర్తిచేశాం. ఆ తరువాతే గ్రూప్–2 ఇస్తున్నాం. త్వరలో గ్రూప్–3 నియామకాలు చేపడతాం. ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాది 60 వేల ఉద్యోగాలిచ్చాం.

### సొంతూరును అభివృద్ధి చేసుకోవాలి

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తల్లిదండ్రుల బాగోగులు చూడకుంటే ప్రతినెలా 10–15 శాతం వేతనం కోతపెట్టి వారి ఖాతాల్లో వేస్తాం. దీనికి సంబంధించి త్వరలో చట్టం తెస్తాం. దీని ముసాయిదాను కొత్తగా సచివాలయంలో చేరుతున్న ఏఎస్వోలతో రాయిస్తాం. ఇందుకోసం వారితో కమిటీ వేయాలని సీఎస్ను ఆదేశిస్తున్నా. ఉద్యోగాలు వచ్చిన తరువాత పెళ్లిచేసుకుని వెళ్లే ఆడబిడ్డలు అత్తమామల్ని చూసుకోవాలి. అత్తగారింటికి వెళ్లినా అమ్మానాన్నల బాగోగులు పట్టించుకోవాలి. ఇక అబ్బాయిలకు కట్నాలు, కార్లు వస్తాయి. అత్తమామలు తీపి అవుతారు..అమ్మానాన్నలు చేదవుతారు. అందరూ తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలి. మీరు అధికారులైతే..

వారంతా రక్తం, శ్రమతో మిమ్మల్ని భుజాలపై మోశారు. మీ తల్లిదండ్రుల్ని మరవొద్దు. సహాయం కోసం మీ ఎదురుగా పేదలు నిలబడితే.. ఆ స్థానంలో మీ తల్లిదండ్రుల్ని ఊహించుకుని నిర్ణయాలు తీసుకోవాలి. సొంతూరును అభివృద్ధి చేసుకోవాలి” అని సీఎం ఉద్బోధించారు.

తెలంగాణలో పదేళ్లు అధికారం చెలాయించి..నిరుద్యోగ సమస్య పరిష్కరించలేదు. నిజాం నవాబుతో పోటీపడి, అల్లుడిని అంబానీని...బిడ్డను బిర్లాను చేయాలని కలలు కంటూ పదేళ్లు పరిపాలించారు. నిద్రపోయేముందు గుండెల మీద చేయిపెట్టుకొని ఆత్మబలిదానాలతో సాధించిన తెలంగాణ లక్ష్యం ఏమిటో ఆలోచించి ఉంటే.. ఈ నియామకాలు ఏడెనిమిదేళ్ల క్రితమే జరిగేవి.

# నా మాట తప్పయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- మొదటి పేజి తరువాయి

అమలు చేయడం సాధ్యం కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని ఈటల గుర్తుచేశారు. వాస్తవాలు తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న బీసీ జనాభా లెక్కలు పూర్తిగా తప్పులతడక అని, 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపడం కాకి లెక్కలు చెప్పడమేనని విమర్శించారు. ప్రభుత్వం నామమాత్రంగా కమిషన్లు వేస్తోందే తప్ప, వాటిని అమలు చేయడంలో నిజాయతీ చూపడం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీల విషయంలో ఇలాగే వ్యవహరించిందని ఈటల విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలు చేసి, కమిషన్లు వేసినా చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదని అన్నారు. “తమిళనాడులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు సమగ్ర సర్వే జరిపి, ఆ నివేదికను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చడం వల్లే అక్కడ రిజర్వేషన్లు పక్కాగా అమలవుతున్నాయి. తెలంగాణలో కూడా అదే విధానాన్ని పాటించాలి” అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, ఆయన కేబినెట్లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారని ఈటల గుర్తుచేశారు. మాదిగ రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కూడా బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. “బీసీలు యాచించే స్థాయిలో లేరు, శాసించే స్థాయికి ఎదగాలి. ప్రాంతీయ పార్టీలతో ఆ కుటుంబాలకే అధికారం దక్కుతుంది తప్ప బీసీలకు మేలు జరగదు” అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# వైన్స్ షాపులకు 60 వేల దరఖాస్తులు.. ఒక్కో షాపునకు సగటున 23 దరఖాస్తులు.. 23న లక్కీ డిప్

- మొదటి పేజి తరువాయి

రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును వసూలు చేసింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి రూ. 3 వేల కోట్ల అప్లికేషన్ ఫీజు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంటు ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ. రెండు లక్షలుగా ఉండటం కూడా కారణమంటున్నారు. ఈ సారి దానిని రూ.3 లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయినప్పటికీ దర ఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం. అక్టోబర్16 వరకు 20 రోజుల్లో సుమారు 25 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శు క్రవారం రాత్రివరకు మరో 25 వేల దరఖాస్తులు రావడంతో మొత్తం దరఖాస్తులు 50వేల వరకు చేరాయి.శనివారం మరో పది వేల దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిసింది. రిజర్వ్డ్ దుకాణాలకూ గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టు సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

## ఏఐ రెండంచుల కత్తి... మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రజలకు శక్తినిచ్చే అద్భుతమైన సాధనమని, అయితే దాన్ని మంచికి, చెడుకు కూడా ఉపయోగించే ప్రమాదం ఉందని ఎంఐటీకి చెందిన నిపుణుడు నీల్ థాంప్సన్ హెచ్చరించారు. ఏఐ అనేది రెండంచులు ఉన్న కత్తిలాంటిదని, దాని వాడకాన్ని బట్టి తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఎన్డీటీవీ నిర్వహించిన ‘వరల్డ్ సమ్మిట్ 2025’లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఎన్డీటీవీ ప్రతినిధి శివ్ అరూర్తో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో థాంప్సన్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఎదురయ్యే కొన్ని భయానకమైన పరిస్థితులను ఉదహరించారు. “ఏదైనా ఒక సంస్థపై అసంతృప్తిగా ఉన్న ఒక వ్యక్తి, ఏఐని ఉపయోగించి ప్రతిచోటా లక్షలాదిగా చెడు రివ్యూలతో ముంచెత్తితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. అలాగే, నిజమో కాదో తేల్చుకోలేని రీతిలో మీ ఈ–మెయిల్స్ బాక్సు నిండిపోతే అది ఎంత భయంకరంగా ఉంటుంది?” అని ఆయన ప్రశ్నించారు. కంప్యూటర్ల శక్తి పెరిగేకొద్దీ, వాటిని నియంత్రించడం ఒక పెద్ద సవాలుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుందని అంగీకరిస్తూనే, ఉద్యోగాల భద్రతపై ఆందోళనలను ప్రస్తావించారు. ఏదైనా ఒక ఉద్యోగం ఆటోమేషన్ అవుతుందనే భయం ఉంటే, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి, వాటిని పూర్తిగా అమలు చేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. దీనినే ఆయన “ఏఐ లాస్ట్ మైల్ కాస్ట్స్” అని అభివర్ణించారు. కొత్త ఆలోచనల కోసం ఏఐని వాడటం అద్భుతమే అయినా, అది వంద శాతం కచ్చితమైనది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. “ఏఐ చేసే చిన్న పొరపాట్లు కూడా ఊహించని తీవ్ర నష్టాలకు దారితీయవచ్చు” అని ఆయన స్పష్టం చేశారు.యుద్ధ క్షేత్రంలో ఏఐ వాడకంపై తలెత్తే నైతిక సందిగ్ధాల గురించి కూడా థాంప్సన్ మాట్లాడారు. “రెండు దేశాల మధ్య యుద్ధం లేదా మార్కెట్లో ప్రత్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పుడు, వారు తమ సామర్థ్యాలను పెంచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో, నిర్ణయాలు తీసుకోవడంలో మానవ ప్రమేయం ఆలస్యానికి కారణమవుతోందని భావిస్తే, ఆ నియంత్రణను ఏఐకి వదిలేసే ప్రమాదం ఉంది. ఇది నిజంగా పెను సవాళ్లను సృష్టిస్తుంది. దీనిని ఎలా నియంత్రించాలనే దానిపై మనం తీవ్రంగా ఆలోచించాలి” అని థాంప్సన్ వివరించారు. ఈయన ఎంఐటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్లో ఫ్యూచర్టెక్ రీసెర్చ్ ప్రాజెక్టుకు డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు.

## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వం లోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఒక కీలక నిర్ణయం తీసు కుంది. గత నెలలో కరూర్ బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని తమ పార్టీ శ్రేణులకు, మద్దతుదా రులకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం పార్టీ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.

కరూర్లో జరిగిన దురదృష్టకర సంఘటనలో మనం ఎంతోమందిని కోల్పోయామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈసారి దీపావళి సంబరాలను ఎవరూ జరుపుకోవద్దని పార్టీ అధ్యక్షుడు విజయ్ విజ్ఞప్తి చేసినట్లు సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ‘ఎక్స్’లో టీవీకే పేర్కొంది. మృతుల జ్ఞాపకార్థం నివాళులు అర్పించాలని కోరింది. దీపావళి వేళ వేడుకలకు బదులుగా మౌనంగా సంతాపం పాటిం చాలని సూచించింది.గత నెలలో కరూర్లో విజయ్ ప్రసంగించిన సభకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మొదట మద్రాస్ హైకోర్టులో, ఆ తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. జనసమీకరణ, భద్రతా ఏర్పాట్లలో తీవ్ర లోపాలు ఉన్నాయని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం, పారదర్శక విచారణ కోసం కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ పర్యవేక్షణలో ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించగా, నటుడు విజయ్ తన పార్టీ తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడిన వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష, విజయ్ రూ. 2 లక్షలు అందజేశారు. కరూర్ విషాదం నుంచి ఇంకా కోలుకోకముందే దీపావళి రావడంతో, పండుగ వేడుకలను రద్దు చేసుకుని మృతులకు నివాళి అర్పించాలని టీవీకే ఈ నిర్ణయం తీసుకుంది.

## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

ఇచ్చారు. ఈరోజు కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మొగులయ్య, తన కష్టాలను చెప్పుకున్నారు.ఈ సందర్భంగా మొగులయ్య యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని మొగులయ్య చెప్పడంతో కేటీఆర్ వెంటనే స్పందించారు. హైదరాబాద్లోని ప్రఖ్యాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.అనంతరం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు హయత్నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొందరు వ్యక్తులు సృష్టిస్తున్న ఇబ్బందులను మొగులయ్య కేటీఆర్కు వివరించారు. వారు కోర్టు కేసులతో వేధిస్తున్నారని, తాను నిర్మించుకున్న చిన్న గదిని సైతం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కేటీఆర్, అక్కడికక్కడే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు కేటాయించిన భూమి విషయంలో న్యాయం చేయాలని, ఆయనకు, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా పార్టీ తరఫున సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఒకప్పుడు అడవుల్లో కిన్నెర వాయించుకునే తనను గుర్తించి, ప్రపంచానికి పరిచయం చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆరే అని మొగులయ్య గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అందించిన ప్రోత్సాహం వల్లే తనకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని, ఆయన చేసిన మేలును ఎప్పటికీ మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ అమలు చేయలని కోరుతూ జూలూరుపాడు లో సంపూర్ణ బంధు

- అఖిలపక్ష ఆధ్వర్యంలో రాస్తా రోక

సీకే న్యూస్ ప్రతినిధి పదావత్ హాతిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని అఖిలపక్ష ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బిజెపి పార్టీ బంద్ కు మద్దతు ఇచ్చినప్పటికీ జూలూరుపాడు మండల కేంద్రంలో జరిగిన అఖిలపక్ష బంద్ కు ఆ పార్టీ నాయకులు సహకరించలేదు . ఈ సందర్భంగాఅఖిలపక్షం ఆధ్వర్యంలో పాపకొల్లు రోడ్డు నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టసభలలో అమ్ములు చేసిందని బిల్లు పాస్ చేయడం కోసం గవర్నర్ వద్దకు బిల్లుపంపించగా . ఇంతవరకు అమలు చేయలేదని. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎలక్షన్లకు వెళ్లిన హైకోర్టు దానికి రద్దు చేసిందని అన్నారు. ఇదంతా బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదం తెలపాలని వారు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. నాయకులు సిపిఐ సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మండల నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు కొలిపాక వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎస్.కె నాగుల మేర ఎంఎల్ పార్టీ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యుడు గోపాలరావు మండల నాయకులు చౌడ నరసింహారావు నాయకులు వెల పూల నరసింహారావు మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా నరుకుతున్న జామాయిల్ ప్లాంటేషన్..!!

- అక్రమార్కులకు అధికారుల అండదండలు ఉన్నాయంటున్న ప్రజలు
- ఈ చీకటి దందాలో ఎంతమంది అధికారుల హస్తం ఉంది



సి కె న్యూస్ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో అడవిని కాపాడవలసిన అధికారులే అక్రమార్కుల తో చేతులు కలిపి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుం టున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి అడవి బీట్ పరిధిలో చోటుచేసుకుంది ప్లాంటేషన్లో పెరుగుతున్న జామెయిల్ చెట్లను కొందరు అక్రమంగా నరికి వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ట్రాక్టర్ తోటి జామాయిల్ కర్రలను తీసుకెళ్తుండగా ఈ విషయం గ్రామస్తులకు తెలియజేయడంతో నరికిన జామెయిల్ కర్రలను ఓరైతు కు చెందిన పామాయిల్ తోటలో దాచి పెట్టారు విషయం తెలుసుకున్న డిప్యూటీ రేంజ్ అధికారి నజర్ బీ తోట వద్దకు వెళ్లి నరికిన చెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారం అడవి అధికారుల అండదండలతోని నడుస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇట్టి విషయమై డిప్యూటీ రేంజ్ అధికారి ని వివరణ కోరగా కొందరు వ్యక్తులు అక్రమంగా జమాల్ చెట్లు నరికి ట్రాక్టర్లు లొ తరలిస్తున్న రన సమాచారం మేరకు జమాయిల్ కర్రలను అదుపులోకి తీసుకున్నామని అన్నారు . ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నిరుపేద యువకుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత-మాజీ సర్పంచ్ మల్లేశం



అక్టోబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట /చేగుంట మండల్ పొలంపల్లి గ్రామానికి చెందిన, ఎరుకల ప్రవీణ్ ఇటీవల అప్పుల బాధలతో చెరువులో పడి మృతి చెందిన, ప్రవీణ్ కుటుంబానికి తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్ కోండి మల్లేశం, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెన్నెల్లి సత్యం, కుమ్మరి యాదగిరి, యాట నరేష్, పులిమామిడి వెంకటేష్, గొల్ల శ్రీను, జోగు మహేందర్, తదితరులు పాల్గొన్నారు,



అక్టోబర్ 18 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ నారాయణఖేడ్లో కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడం కోసం తీసే నినాదంతో నిరసన వ్యక్తం చేస్తుందని అన్నారు. బిజెపికి బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉందని పేర్కొన్నారు.
అదే క్రమంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ.. నారాయణఖేడ్ మండల అధ్యక్షుడు తాహిర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నప్పటికీ కూడా వాళ్లు బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆదేశానుసారం మద్దతు తెలిపామని అన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు చేయలని కోరుతూ జూలూరుపాడు లో సంపూర్ణ బంధు

- అఖిలపక్ష ఆధ్వర్యంలో రాస్తా రోక
- జూలూరుపాడు లో జాడ లేని బిజెపి

సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్తు హాతిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని అఖిలపక్ష ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బిజెపి పార్టీ బంద్ కు మద్దతు ఇచ్చినప్పటికీ జూలూరుపాడు మండల కేంద్రంలో జరిగిన అఖిలపక్ష బంద్ కు ఆ పార్టీ నాయకులు సహకరించలేదు . ఈ సందర్భంగాఅఖిలపక్షం ఆధ్వర్యంలో పాపకొల్లు రోడ్డు నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టసభలలో అమ్ములు చేసిందని బిల్లు పాస్ చేయడం కోసం గవర్నర్ వద్దకు బిల్లుపంపించగా . ఇంతవరకు అమలు చేయలేదని. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎలక్షన్లకు వెళ్లిన హైకోర్టు దానికి రద్దు చేసిందని అన్నారు. ఇదంతా బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదం తెలపాలని వారు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. నాయకులు సిపిఐ సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మండల నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు కొలిపాక వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎస్.కె నాగుల మేర ఎంఎల్ పార్టీ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యుడు గోపాలరావు మండల నాయకులు చౌడ నరసింహారావు నాయకులు వెల పూల నరసింహారావు మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 42 శాతం బి,సి రిజర్వేషన్ను పార్లమెంట్లో పెట్టి బిల్లును ఆమోదించాలి



- జూలూరుపాడు లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం
- పాపకొల్లు రహదారిపై రాస్తారోకో..
- బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి...
- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి
- ఎస్ కే, చాంద్ పాషా,
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ

సీకే న్యూస్ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడి బీసీ ఐక్య కార్యచరణ కమిటీ బంద్ లో పిలుపులో భాగంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జులూరుపాడు మండలంలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలను బంధు నిర్వహించడం జరిగింది అనంతరం పాపకొల్లు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించిన ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు, బిజెపి కులతత్వ మనోవాద పార్టీ అయినందున కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని మనోధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు రావాల్సిన హక్కులన్నిటిని కాలరాస్తుందని ధ్వజమెత్తారు బీసీల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిపై చేయవచ్చని తమిళనాడులో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి తేవాలని డిమాండ్ చేశారు .... ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు పసుపులేటి పవన్, వినోద్ కుమార్ సురేష్ కృష్ణ వెంకటేష్ నరేష్ అవినాష్ సతీష్ చందర్ తదితరులు పాల్గొన్నారు

## అరూర్ గ్రామంలో బీసీ రిజర్వేషన్ 42 శాతం కోసం బంధు నిర్వహణ.

జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ సమక్షంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో.
జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.
రాష్ట్రంలో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని. బిసి సంఘం జేఏసీ జాతీయ మరియు రాష్ట్ర సభ్యులు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్.సమక్షంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలనే మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ధర్నాలు నిర్వహిస్తున్నామని.
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను దృష్టిలో పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని మీడియా ద్వారా డిమాండ్ చేసినారు.
బిసి రిజర్వేషన్ కోసం మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీలకు,అన్ని కుల సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు . ఈ కార్యక్రమంలో కొడితల నాగరాజు,మద్రి వెంకన్న,బాసని శ్రీనివాసు,బత్తిని నాగేష్ గౌడు, కళ్లెం ఉదయ్, పాండాల శ్రీను,బోళ్ల ఐలయ్య, బత్తినిమధు, పోలపాక మధు, సారగండ్ల మత్స్యగిరి, ఎండి అస్లాం, తదితరులు పాల్గొని గ్రామంలో ఉన్న కెనరా బ్యాంకు, పెట్రోల్ బంకు, వైన్స్, గ్రామంలో ఉన్న కిరాణా షాపులను పూర్తిగా బంద్ నిర్వహింప చేసినారు.
వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో బీసీ రిజర్వేషన్ రాష్ట్ర బందుకు మద్దతు తెలిపిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ



- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్

సీకే న్యూస్ అక్టోబర్ 18 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్రూ:ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాలిగపు దుర్గయ్య ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ కు మద్దతు తెలుపుతూ ధర్మసాగర్ లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి బస్టాండ్ అమరవీరుల స్తూపం వరకు బిసి రిజర్వేషన్ బైక్ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంచాలి బీసీ సంఘాల పార్టీలకు అతీతంగా బందుకు పిలుపునివ్వడమైంది బీసీ సంఘాలకు అందరూ సంఘీభావంగా మద్దతు తెలుపుతూ ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్దకు వస్తు విద్యాసంస్థలను వ్యాపార సంస్థలను చిన్నచిన్న వ్యాపార దుకాణాలను బందుచేస్తూ బీసీ రిజర్వేషన్ కు మా మద్దతు తెలుపుతూ ఉన్నాము ఎస్సీ బీసీ మైనార్టీ కుల సంఘాల అందరూ మద్దతు ప్రకటించడం రేవంత్ రెడ్డి సర్కార్ కామారెడ్డి సభలో బీసీలకు 42 రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం చేసినట్లుగా బీసీలకు న్యాయం చేయాలని అసెంబ్లీ సాక్షిగా క్యాబినెట్లో చర్చించి అన్ని పార్టీల మద్దతు తీసుకొని ఏకాభిప్రాయంతో తీర్మానం చేసుకొని గవర్నర్ వద్దకు పంపినారు. తెలంగాణ రాష్ట్రంలోని బిసి 56% 3. ఉన్నారు కాబట్టి రిజర్వేషన్ ఈ ప్రాంతానికి ఎంతో అవసరం ఇది రిజర్వేషన్ బీసీలలో ఉన్న వారందరికీ విద్య ఉద్యోగం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అవసరమని రాష్ట్రపతికి కూడా తీర్మాన పత్రములు పంపియడమైనది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజల మీద కుట్ర రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకొని ఆపుతున్నదని ఎట్టి పరిస్థితుల్లోనూ బిజెపి ప్రభుత్వం కుట్రను తిప్పి కొట్టి మనం బీసీ 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు .
కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సహకార సంఘ డైరెక్టర్లు ,జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపిన ధర్మసాగర్ బి ఆర్ఎస్ పార్టీ

బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు ప్రతాప్

సీకే న్యూస్ అక్టోబర్ 18 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు ప్రతాప్ ఆధ్వర్యంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ కు మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ బైక్ ర్యాలీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి బస్టాండ్ అమరవీరుల స్తూపం వరకు నిర్వహించారు. తదనంతరం బి ఆర్ఎస్ జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయక మోసం చేస్తున్నారు. బీసీలకు బి ఆర్ఎస్ పార్టీ మద్దతు తెలుపుతున్నమని బిసి జేఏసీ రాష్ట్ర బంద్ ప్రకటించడం బి ఆర్ ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతూ, బీసీలకు మంచి శుభ పరిణామం. రేవంత్ ప్రభుత్వం బీసీలను నట్టేట ముచ్చుస్తుందని బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీలకు మద్దతు తెలిపినట్లు ధర్మసాగర్ గ్రామ శాఖ పార్టీ మద్దతు సంపూర్ణంగా ప్రకటిస్తున్నాం. ధర్మసాగర్ లో విద్యాసంస్థలు ,వ్యాపార సంస్థలు, చిన్న చిరు వ్యాపారస్తుల సైతం షాపులను బందు చేస్తూ ఈ బీసీ రాష్ట్ర బందును జయప్రదం చేశామని అన్నారు.
ఈ కార్యక్రమంలో బొడ్డు బాలు, మాచర్ల సుదర్శన్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు న్యాయం చేయాలంటే కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి - మంత్రి సీతక్క



సి కె న్యూస్ ప్రతినిధి:రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీ బంద్ ను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ప్రజాభవన్‌లో పర్యవేక్షించారు. ఆమెతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఇతర నేతలతో కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నేతలు "జై బీసీ", "బీసీల ఐక్యత వర్ధిల్లాలి", "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిద్దాం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ఉద్దేశ్యంతో ఈరోజు బీసీ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ల కోసం మా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందుకే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి, కులగణన ప్రక్రియను ఎక్కడా లోపం లేకుండా పూర్తి చేశాం. బీసీ రిజర్వేషన్ల పెంపు కోరుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదించాం, కానీ ఆ బిల్లు ఆరు నెలలుగా కేంద్రం వద్ద పెండింగ్లో ఉంది," అని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయకుండా బిల్లును నిలిపి వేస్తోందని ఆమె విమర్శించారు. "బిజెపి పార్టీ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తోంది. తెలంగాణలోని బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లకు మద్దతిస్తామంటారు, కానీ ఢిల్లీలో వారి పెద్దలు 'నో' అంటారు. బీసీ అని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ గారు తెలంగాణ బీసీ బిల్లుకు వెంటనే ఆమోదం తెలపాలి" అని సీతక్క డిమాండ్ చేశారు.

"బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో బిజెపి, బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదు. కులగణనలో పాల్గొనని వారు బీసీల హక్కులపై మాట్లాడడం హాస్యాస్పదం. వారికి ప్రజలే సమాధానం చెబుతారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## ధర్మసాగర్ లో బీసీ రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపిన పద్మశాలి సంఘం



సీకే న్యూస్ అక్టోబర్ 18 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ లోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ రాష్ట్ర బంద్ మద్దతు పలుకుతూ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి బైక్ ర్యాలీతో బస్టాండ్ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించినారు. తదనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు దుస్సా శివకుమార్ మాట్లాడుతూ ,రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు బహుజనలకు రాజ్య కీయాలలో తమ వాటను కొన్ని వర్గాలే వశపరచుకుంటున్నాయి, తమ వాటా కోసం బీసీలు, ఉద్యమిస్తున్నారు. ఉద్యమంలో భాగంగా ప్రభుత్వాలు మోసపూరిత హా మీలు ఇస్తూ, మాయ మాటలు చెప్పుతూ, బీసీలను అనగా తొక్కుతూ ఉన్నారు రాజకీయ నాయకులు చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి రాష్ట్రంలో ఉన్న పద్మశాలి సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెనుగాల రాజు, గుర్ర రమేష్, గుర్రపు ప్రసాద్ ,గుర్రపు రామేశ్వరరావు, గుర్రపు దినేష్ కుమార్, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం




అక్టోబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట /

చేగుంట మండల కేంద్రంలో శనివారం నాడు, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమాన్ని అన్ని పార్టీల బీసీ సంఘాల నాయకులతో కలిసి చేగుంట గాంధీ చౌరస్తా వద్ద బంద్ చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మరియు చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పాక్స్ ఛైర్మెన్ మ్యకల పరమేష్, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరీ శ్రీనివాస్,మండల కాంగ్రెస్ %బాజ% సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మండల కాంగ్రెస్ ఫిషర్ మెన్ సోమ వెంకటేష్, మండల మాజీ రైతు బందు కోఆర్డినేటర్ జింక శ్రీనివాస్, దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కాశబోయిన మహేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తున్నాం

**పంచాయతీ కార్యదర్శులకు మంత్రి సీతక్క హామీ**



సి కె న్యూస్ ప్రతినిధి:ప్రజాభవన్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమయ్యారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరిస్తూ, సానుకూలంగా స్పందిస్తున్న మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ, తమకు రూ.104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి ఎం. శశిధర్, రాష్ట్ర నాయకులు ఎం. హరికృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాపాటి పాండు తదితరులు మంత్రి సీతక్కను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ కాలం గణన, ప్రొబేషన్ డిక్లరేషన్, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి %ఉ్రూూ% లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ, స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 98 మంది అభ్యర్థులను విధుల్లోకి తీసుకోవడం, టిఆర్ఎస్ హయంలో 16 రోజుల సమ్మె కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించడం, మెడికల్ బిల్లుల క్లియరెన్స్, స్పౌస్, మ్యూచువల్ ట్రాన్స్ఫర్లకు అనుమతి, ఎక్స్ సర్వీస్ మెన్ పే ఫిక్సేషన్ వంటి అంశాలను వివరించారు.

పంచాయతీ కార్యదర్శుల వినతి పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజనకు సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై వెంటనే ఫైలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలన్నింటికీ న్యాయమైన పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి సీతక్కతో గ్రామపంచాయతి కారోబార్ల ఉద్యోగుల సంఘం భేటీ

- తమకు 51 Go నుండి మినహాయింపు,పే స్కేల్ వర్తింప చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించి ఫైల్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ పంచాయితీ రాజ్ శాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతి ఉద్యోగులు (కారోబార్ల) సంఘం ప్రజా భవన్ లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తో శనివారం బేటి అయ్యారు. గత 35 సంవత్సరాలుగా గ్రామపంచాయతి లో కారోబార్లుగా పనిచేస్తున్న తమకు 51 %+శ% ను మినహాయించి,బిల్ కలెక్టర్ లుగా ప్రమోషన్ ఇచ్చి పే స్కేల్ వర్తింపచేయాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు.వెంటనే స్పందించిన మంత్రి సీతక్క 51%+శ% మరియు బిల్ కలెక్టర్ ప్రమోషన్ కు సంబంధించిన ఫైల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పే స్కేల్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ యొక్కా కార్యక్రమములో గ్రామపంచాయతీ కారోబార్స్ రాష్ట్ర నాయకులు మామిడాల నర్సింహులు, శ్రీనివాస చారి, రవి యాదవ్, నాగరాజు, శ్రీధర్ యాదవ్, వెంకటేష్, సురేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో బీసీ జేఏసీ చేపట్టిన బంద్



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం బిల్లును అమలు చేయాలని డిమాండ్

బీసీ జేఏసీ చేపట్టిని బంద్ నిరసనకు మద్దతుగా చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మాట్లాడుతు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంతో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల జనాభాలో సగం భాగం బీసీ జనాభా 56.3 శాతం మంది ఉన్నారు అలాంటి బీసీలకు అన్యాయం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మొండివైఖరితో బీసీ బిల్లు అమలు కాకుండా అడ్డుపడుతున్నది తక్షణమే రాష్ట్ర గవర్నర్ బీసీ బిల్ ఆమోదం తెలపాలని కేంద్ర ప్రభుత్వం తక్షణమే 9వ షెడ్యూల్ పొందుపరిచి రాష్ట్రపతితో ఆమోదంతో రాష్ట్ర గవర్నర్తో బీసీ బిల్లు అమలు చేయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు మండలంలో తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయంలో వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అబ్బురి మహేష్ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ గోగుల ఆది కొల్లి రవి షేక్ దస్తగిరి గోనుగుంట్ల వెంకన్న గోగుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాలలో విద్యా దానం మిన్న

- పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.
- జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్ శాఖ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 18,

జిల్లా పరిషత్ రుద్రం పూర్ పాఠశాల విద్యార్థుల చదువు కోసం గత పదిహేను సంవత్సరాలుగా ఏదో రూపంలో సహాయసహకారాలు అందించే జమాతే ఇస్లామి హింద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, చుంచుపల్లి మండల విద్యాశాఖాధికారి బాలాజీ. గత సంవత్సరం పదవ తరగతిలో మండల స్థాయి లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మోమెంట్స్ తో పాటు దుస్తులు మరియు నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొక్కలు కూడా నాటడం జరిగింది.ఈ సందర్భంగా సమస్థ సభ్యుడు షేక్ అబ్దుల్ బాసిత్.దివంగత కుమార్తె సాదీయా పేరుతో మనవరాలు మన్నా షహరిష్ చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చదువు విషయంలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తామని అని అన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సంస్ద చేస్తున్న కృషిని అభినందించారు. చదువు తోనే సమాజం లో గౌరవం లభిస్తుంది అని బాగా చదువుకుని ఉన్నత స్థాయి రావాలి అని తద్వారా పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తెవాలని జమాత్ అధ్యక్షుడు రబ్బానీ కోరారు.

ఈ కార్యక్రమంలో బహుమాన గ్రహీతలు సుహన, లక్ష్యా, దీక్షితా,సి పి ఐ చుంచుపల్లి కార్యదర్శి తోటి రాజు, గూడెల్లి యాకయ్య, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు రబ్బానీ, మదార్, షమీం, ఉపాద్యాయులు బాలు, రవి, లక్ష్మీ, వెంకటేశ్వరరావు, రాధ, రజీయ, గణేష్, ఇందిరా, క్రిష్ణ వేణి, నిర్మల, చారీ, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు

## సిపిఆర్ పై అవగాహన సదస్సు



గంగవరం, అక్టోబర్ 17, సి కె న్యూస్. గంగవరం మండలం సాయి నగర్ లో గల, ఎం వి ఆర్ డిగ్రీ కళాశాలలో, ఇండియన్ మెడికల్ హెల్త్ ఆర్గనైజేషన్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, సి పి ఆర్ వారోత్సవాలలో భాగంగా.... అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఐ ఎం హెచ్ ఓ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ సిపిఆర్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సిపిఆర్ అంటే కార్డియో పల్మనరీ రీససిటేషన్ అని అత్యవసర సమయంలో సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణదానం చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ సి పి ఆర్ గురించి స్నేహితులకు మరియు కుటుంబాలలో అవగాహన కల్పించాలని వివరించారు. విద్యార్థుల చేత సిపిఆర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీ సుధా, కరస్పాండెంట్ ఎంవిఆర్ రెడ్డి, డాక్టర్ యుగంధర్, డాక్టర్ మంజుశ్రీ, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## భారతీయ జనతా పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ మెయిన్ సెంటర్లో ఖమ్మం టు బోనకల్ ప్రధాన రహదారిపై బీసీలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే స్థానిక ఎలక్షన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా 42% రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమయ్యారని, తక్షణమే 42% రిజర్వేషన్లు బీసీలుకు అమలు చేసి, ఎలక్షన్ నిర్వహించాలని బిజెపి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా నాగులవంచ,పందిళ్ళపల్లి ప్రధాన కూడలలో స్థానిక వ్యాపార సంబంధిత షాపులను స్వచ్ఛందంగా బంద్ కు పిలుపు ఇవ్వడంతో దుకాణదారులు స్వచ్ఛందంగా సహకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండా గోపి, చిర్ర ఉపేందర్, బిజెపి జిల్లా నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు, నాగ చారి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర, మరియు బిజెపి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గోదా

మంగయ్య,సత్యమూర్తి,తాతరావు,ఎల్లయ్య,హరికృష్ణ,పిచ్చరావు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# బీసీ బంద్ ను విజయవంతం చేసిన గ్రామ కాంగ్రెస్ కమిటీ...





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో బీసీల జేఏసీ నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు తెలపగా 42% బీసీ రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం జరిగినది..... ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, మరీదు నరేష్, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆత్మకూరి రవికుమార్, శామాకూరి రామారావు తదితరులు పాల్గొని బంద్ ను గ్రామ స్థాయిలో విజయవంతం చేశారు.

## చింతకాని మండలంలో సీతంపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ నిరసన.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లోలి42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు 2025 తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బిసి సంఘాలకు మద్దతుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో చింతకాని మండలం లో ని సీతంపేట లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపెల్లి బసవయ్య మరియు మాజీ విద్య కమిటీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు కోశాధికారి లింగయ్య సీతంపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆర్థిక శాఖ నర్సింగుల చిన్న బిక్షమయ్య బూర చిన్న వీరబాబు కంచర్ల పూర్ణ అధర్యంలో ఈరోజు స్కూల్,బంద్ చేపిస్తూ...బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా ధర్నా చేపట్టినారు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలుకై బిసి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు పైళ్ళ శేఖర్ రెడ్డి ఆదేశానుసారం బీసీ సంఘాలకు మద్దతుగా ఈరోజు బందులో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అఖిలపక్షం పార్టీలు మద్దతు తెలిపినారు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో అఖిలపక్ష పార్టీ లు కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జనాభా ప్రకారం రిజర్వేషన్ వచ్చే విధంగా పార్లమెంటులో చట్టం చేయాలని.

అఖిలపక్ష పార్టీలు కలిసి రాస్తారోగా ధర్నా ప్రశాంతంగా నిర్వహించినారు.

ఈ ధర్నా కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు బీసీ సంఘాలు కుల సంఘాలు పాల్గొని మద్దతు ప్రకటించినారు.





# ఆత్మకూర్ (ఎం) మండలం లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అఖిలపక్ష సంఘాలతో కలసి ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు బంద్ లో ఎమ్మార్పియస్ భాగ స్వామ్యం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ %దీజ%లకు 42% రిజర్వేషన్ల సాధనకై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతునిస్తుందని బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో %వీౖాూ% కార్యకర్తలు ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారని గౌరవ సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలి అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డి గారిని ఈ విషయంలో అభినందిస్తున్నామన్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను కల్పిస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఆ విషయం కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులోనే ఉంది. బీసీల స్థితిగతులపై పరిపూర్ణ అంశాలతో రిజర్వేషన్లు కేటాయించిన ప్రాధాన్యతను వివరించే 15000 పేజీలతో కూడిన ఫైల్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకందించింది.కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా గౌరవ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బీజేపీ పెద్దలు చొరవ చూపాలి. బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది. బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు. కావున బీజేపీ రాష్ట్ర పెద్దలు గౌరవ సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి.తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ 42% %దీజ% ల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి.

50% అనే రిజర్వేషన్ల నిబంధన తొలిగిపోతే %ూజ, ూు, దీజ% లకు జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల పెంపు జరుగుతుంది. సామాజిక న్యాయం దక్కుతుందని

%ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనలో బీసీలందించిన సహకారం, భాగస్వామ్యం మేము మర్చిపోలేము, కావున 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటంలో %వీౖాూ% భాగస్వామ్యం అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో

బీసీ జేఏసీ నాయకులు అఖిలపక్ష సంఘాలతో పాటు

ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,

సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,గట్టు విజయ్ మాదిగ, దుప్పల్లి సుధాకర్ మాదిగ, బద్దుల వెంకటేష్ మాదిగ,ఉప్పలయ్య మాదిగ, బద్దుల లక్ష్మణ్ మాదిగ, సురేష్ మాదిగ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్

## బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది...

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...
- చట్టబద్ధత లేకుండా బిల్లును తయారు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా...
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...
- 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు...
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి...
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...
- అన్నీ తెలిసి కూడా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా...
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...
- ఇంకా బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోరు...
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...
- కొత్తగూడెం బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో పాల్గొని బంద్ కు మద్దతు తెలిపిన...
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 18,దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని బీఆర్ఎస్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునే అంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారం లోకి రావాలనే కుటిల బుద్ధితో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. 50 శాతం మించకుండా రిజర్వేషన్లను కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ, తమ ఇష్టానుసారంగా బీసీలను మరో మారు మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా చట్టబద్ధత లేకుండా తీర్మానాలు చేసి హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తే కోర్టు అడ్డుకోకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగ పరిధిలో ఉంటుందని, ఆ మేరకు నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా చట్టాన్ని రూపొందించారని, రిజర్వేషన్లు చెల్లవనే విషయం ప్రభుత్వానికి తెలిసి కూడా రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని ఆవేదన వ్యక్తిత్వం చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ .అందరూ శాకాహారులే.. రొయ్యల మూట ఎలా మాయం : వనమా రాఘవ చట్ట సభల్లో తీర్మానంకు ఒకే చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఆ పార్టీల ప్రజా ప్రతినిధులు ఈ బందులో పాల్గొనడం చూస్తుంటే అందరూ శాకాహారులే రొయ్యల మూట ఎలా మాయమనే తీరులో ఉండటం కొంత విస్మయానికి గురిచేస్తుందన్నా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, జేఏసీ చైర్మన్ కొదమూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, నవత, హుస్సేన్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), హైమద్, అచ్చ నరేందర్, కరాటే శీను, గటుమళ్ళ కనకరాజు, పూర్ణ ,తుంపిరి ప్రసాద్, వినోదు, వడ్డరి రాజు, మహేష్, పొగాకు వెంకటేశ్వర్లు, భార్గవ్, జగేదేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం



అక్టోబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట పట్టణానికి చెందిన దుద్యాల కళ్యాణి వయస్సు (36) భర్త సురేష్, కులం మున్నూరు కాపు, కళ్యాణి వృత్తి గృహిణి, శుక్రవారం 17.10. 2025 నాడు మధ్యాహ్నం 12 30 నిమిషాల సమయంలో బంధువుల ఇంటికి వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయిన కళ్యాణి తిరిగి రాకపోవడంతో ఆమె ఫోన్ కు ఫోన్ చేయగా కలువకపోవడంతో మరియు బంధువులకు ఫోన్ చేయగా బంధువులు కూడా ఇక్కడికి రాలేదు అని చెప్పగా ఎలాంటి ఆచూకీ లభించలేదు, ఇట్టి విషయంలో శనివారం నాడు, భర్త దుద్యాల సురేష్, వయసు (43) వృత్తి కూలి పని, నివాసం చేగుంట వారు ఫిర్యాదు చేయగా సబ్ సబ్ ఇన్స్పెక్టర్ చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

# రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సామాజిక న్యాయం...

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీల న్యాయమైన పరిష్కరించారు...**

**'మేమెంతో..మాకంత' అనే బిసిల డిమాండ్ గొంతెమ్మ కోరిక కాదు...**

**42 శాతం రిజర్వేషన్లు అమలుచేసేవరకు బిసిల పక్షాన పోరాడుతాం...**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...**

**బంద్ సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ-నిరసన ..**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,కొత్తగూడెం : 42 శాతం రిజర్వేషన్ల అమలు తోనే బీసీ వర్గాలకు సామాజిక రాజకీయ రంగంలో న్యాయం జరుగుతుంది అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. సిపిఐ తోపాటు ఇతర రాజకీయ పక్షాలు, బీసీ, సామాజిక, ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు వాణిజ్య, వ్యాపార రంగాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు మూతపడ్డాయి, రవణారంగ కార్మికులు స్వచ్ఛందనగా బందులో పాల్గొన్నారు. బంద్ సందర్భంగా సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి ప్రధాన సెంటర్ల మీదుగా పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ తో భారీ ర్యాలీ నిర్వహించారు రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్ అంశాన్ని రాజకీయకోణంలో కాకుండా వారి వెనుకబాటు, జనాభా ప్రతిపదికన చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. మెమెంతో.. మాకంత అంటున్న బిసిల నినాదం, డిమాండు న్యాయమైందని, వారిది గొంతెమ్మ కోరికకాదని కేంద్రపాలకులు గుర్తించి రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, రాష్ట్రం రగులుతుంటే కేంద్రపెద్దలు నోరుమీదపకపోవడం వెనుక అంతర్యాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. రాష్ట్ర బీజేపీ, బిజెపి ప్రజాప్రతినిధులు తెలంగాణా ప్రజల పక్షమా, ఇక్కడి ప్రజల కాంక్షను గౌరవించని మోడిషా పక్షమా తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. బిసిలకు 42శాంతం రిజర్వేషన్లు అమలుచేసేవరకు వారిపక్షాన సీపీఐ పోరాడుతుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి వంగ వెంకట్, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, ధనలక్ష్మి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణచారి, బత్తుల సురేష్, షహీన్, షమీమ్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో రోడ్ల హ్యామ్ పద్ధతిలో అభివృద్ధికి నూతన ఊపిరి

**చింతకాని మండల పరిధిలోని 4 ప్రధాన రహదారులను పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో హ్యామ్ పద్ధతిలో అభివృద్ధి చేయుటకు ఎంపిక చేయడం జరిగింది.**



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**
అభివృద్ధి చేయబడనున్న రహదారులు
జగన్నాధపురం –చింతకాని(5.5 మీటర్స్ వెడల్పుతో)
పందిళ్ళపల్లి – చింతకాని (వయా అనంతసాగర్)
నాగలవంచ – రేపల్లెవాడ (వయా రెడ్డి చెరువు)
నేరేడు– నగిలిగొండ (వయా కోమట్లగూడెం)
ఈ రహదారులను హ్యామ్ పద్ధతిలో అభివృద్ధి చేయుటకు ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ రహదారుల అభివృద్ధి ద్వారా మండల ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యం, గ్రామాల మధ్య సాఫీగా కనెక్టివిటీ ఏర్పడి, వ్యవసాయ మరియు వాణిజ్య రంగాల అభివృద్ధికి దారితీస్తుందని చింతకాని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# పల్లెర్ల లో బీసీ బంద్ విజయవంతం 42 రిజర్వేషన్ వచ్చే వరకు ఉద్యమం చేస్తాం:బీసీ నాయకులు





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 18 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ముఖ్యమైన డిమాండ్‌తో బీసీ సంఘాలు శనివారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బిసి బంద్ పల్లెర్ల గ్రామంలో విజయవంతమైంది.స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బీసీ జేఏసీ ఈ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది.ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్,బిజేపి రాజకీయ పార్టీలన్నీ మద్దతు తెలిపారు.ఈ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని అన్నారు.అత్యవసర సేవలు మినహా విద్యా సంస్థలు,వ్యాపార దుకాణలు, అన్ని బంద్ చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా,శ్రీహరి, వెంకటేశం, శ్రీనివాస్,వెంకన్న,సురేష్,బీసీ విద్యార్థి నాయకులు ప్రసన్న, రాజు,చంద్ర శేఖర్, మణికాంత్, గోపినాథ్, నాగరాజు,మల్లేష్, ఉదేశ్, శశికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంలో బీసీ రిజర్వేషన్ల కోసం బంద్ విజయవంతం.

– బీజేపీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,** భద్రాచలం పట్టణంలో బీసీ ఐక్యవేదిక పిలుపుతో జరిగిన రాష్ట్ర బంద్‌లో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా రావు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశమే లేదని అన్నారు.
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పారదర్శకంగా, ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల ప్రకారం ఇవ్వాలని నిపుణులు సూచించినా ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తోందని చెప్పారు. ప్రభుత్వమే తన అనుచరుల ద్వారా కేసులు వేసి హైకోర్టు నిర్ణయాలను నిలిపివేయించుకుని, ఇప్పుడు న్యాయ స్థానాల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని కుంజా ధర్మా రావు విమర్శించారు.
ఇప్పటికైనా ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు కళ్ళు తెరచి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో పాటిస్తున్న ద్వంద్వ విధానాలను ప్రజా పోరాటంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పినందుకు అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ములిశెట్టి రామ్మోహన్ రావు, పీసీ కేశవ్, బోడ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, జిల్లా కార్యదర్శి అన్నెం హరీష్, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, దురుసోజు పాండురంగ చారి, రామాచారి, కనసాని శ్రీనివాస్, గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కర్మాగారంలో దళితుల పట్ల మేనేజర్ల దురుసు ప్రవర్తన...





- దళిత కార్మికుని వద్ద 02 లక్షలు బదులు తీసుకున్న పి పి 07 మేనేజర్...
- అడిగినందుకు పి పి 06 , 07 మేనేజర్ల దూకుడు...
- అప్పు ఇచ్చినందుకు అడిగినందుకు ఉద్యోగం నుంచి తొలగించిన మేనేజర్లు...
- రాయల నవీన్ ని ఉద్యోగంలోకు వెంటనే తీసుకోవాలి...
- కులం పేరుతో దూషించిన మేనేజర్ల పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...
- దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ డిమాండ్...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బుర్గంపాడు ప్రతినిధి,అక్టోబర్ 18,**పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఐటిసి కంపెనీలో వింత సంఘటన చోటుచేసుకుంది. గౌరవప్రదమైన ఉద్యోగాన్ని చేస్తూ సాధారణ కార్మికుల వద్ద పి పి 07 మేనేజర్ ఖాదర్ ఖాన్ రెండు లక్షల రూపాయలు అప్పుగా మాయ మాటలు చెబుతూ మభ్యపెట్టి తీసుకున్నారు. రెండు సంవత్సరాలైనా ఇవ్వకపోగా అడుగుతున్నందుకు 10 సంవత్సరములుగా ఐటీసీలో ఉద్యోగం చేస్తున్న కార్మికుడిని అకారణంగా 20 రోజులుగా ఉద్యోగానికి రాకుండా చేసినారు. పిపి 6 మేనేజర్ యశ్వంత్ నాయుడు పరిధిలో కార్మికుడు నవీన్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండు లక్షలు ఇవ్వమని మేనేజర్ ను నిలదీసిన సాధారణ కార్మికుడు రాయల నవీన్. ఇద్దరు మేనేజర్లు ఒకటై దళితుడైన నవీన్ ను కులం పేరుతో దూషిస్తూ చులకనగా మాట్లాడుతూ నిత్యము వేధిస్తున్నారు. దేనితో రాయల నవీన్ మేనేజర్ డబ్బులు కచ్చితంగా కావాలని నిలదీయడం తో 20 రోజులుగా ఉద్యోగానికి రాకుండా చేస్తున్నారు సాధారణ కార్మికుడి పై కక్షగట్టి దళితుని కులం పేరుతో దూషిస్తూ అహంకారంగా ప్రవర్తిస్తున్న మేనేజర్ పై చర్యలు తీసుకోరా.?తీసుకోలేరా... ? తనకు మాయ మాటలు చెప్పి రెండు లక్షల రూపాయలు తీసుకొని డబ్బులు అడిగితే 20 రోజులుగా డ్యూటీని ఆఫ్ చేసి తన ప్రతాపాన్ని చూపిన ఐటీసీ మేనేజర్లు. పేద కార్మికుడి పై ప్రతాపం చూపిస్తూ తనకున్న బలాన్ని ప్రయోగం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న మేనేజర్ల పై చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని కోరుతున్న దళిత కార్మికుడు. కులం పేరుతో దూషించడం తో పాటు తనకున్న అండతో డ్యూటీకి రాకుండా చేసి తన కుటుంబం పై పెను భారం మోపిన వారిపై చర్యలు తీసుకోవాలని, తనను కులం పేరుతో, హీనంగా చూస్తూ దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆశ్రయించిన ఐటీసీ కార్మికుడు.పేదవాడికి ఒక న్యాయం బడా బాబుకి ఒక న్యాయమా....? డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వమంటే తను పనిచేస్తున్న పని నుండి తొలగించటం సమంజసమా... ? భార్య నిండు గర్భిణీతో ఆసుపత్రికి వెళ్లాలని అని కోరితే ఆసుపత్రికి తీసుకువెళ్లినందు కు సదరు మేనేజర్ హేళనగా డ్యూటీ కావాలా భార్య కావాల అని ప్రశ్న వేయడం ఎంతవరకు సమంజసం సదరు మేనేజర్ కి మానవత్వం ఉందా...? డబ్బులు అడిగితే పనికి రానివ్వకుండా హుకుం జారి చేయటం కరెక్టేనా.. దళిత కార్మికుడికి అందరూ అండగా నిలవాలని ఐ టి సి కార్మికులను హీనంగా చూడటం ఆ మేనేజర్లకి సమంజసమేనా అనే ప్రశ్నలు వినిపిస్తూ ఉన్నాయి.. పోలీసుల దృష్టికి ఐటిసి యాజమాన్యం దృష్టికి సదరు కాంట్రాక్ట్ కార్మికుడు తీసుకు వెళ్లడం జరిగింది. ఇబ్బందులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి తను చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించేందుకు తనకు న్యాయం చేసే విధం గా అందరూ అండగా నిలవాలి. దళితుల పై ప్రతాపం చూపించి తన పైశాచిక ఆనందాన్ని పొందిన మేనేజర్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అతనిపై చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నారు..దళిత కార్మికుడికి ఐటీసీ లో మరల ఉద్యోగం ఇవ్వాలని.తను చెల్లించిన డబ్బులు మేనేజర్ గౌరవంగా తన కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ వినిపిస్తుంది.. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో దళిత కార్మికుడు చేసే ఆందోళనకు పూర్తి బాధ్యత సదరు ఐటీసీ మేనేజర్లు అవుతారు.
సమస్య పరిష్కరించు కుంటారా ఆందోళన బాట సదరు కార్మికుడు పట్టాల అనేది ఐటిసి అధికారులే తేల్చాల్సి ఉంది.

# బంద్ కు బిజెపి మద్దతు మోసపూరితం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,** బూర్గంపాడు మండలంలో సంపూర్ణంగా ప్రజలు వ్యాపారస్తులు వాటల్ యజమానులు బిసి 42 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే అని సంపూర్ణంగా బంద్ కు మద్దతిచ్చారు ప్రజానీకానికి, సిపిఎం పార్టీ బీసీ సంఘాలు అభినందించారు తెలిపాం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్రం పరిధిలో ఉందని రాజ్యాంగంలోనే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే అధికారం కేంద్రానికి అందని అన్నారు గవర్నర్ ఆర్డినేన్స్ కు అనుకూలమా వ్యతిరేకమా అని చెప్పకుండా ఆరు నెలలు దగ్గర ఉంచుకొని కేంద్రానికి పంపించారని అది సరైన నిర్ణయం కాదని అన్నారు
రిజర్వేషన్లకు బిజెపి అడ్డుకుంటుందని అందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఢిల్లీలో అఖిలపక్ష బీసీ సంఘాలతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులంగాణ సర్వే చేసి స్పష్టంగా బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో తీర్మానం చేసింది తీర్మాన ఫైలు గవర్నర్కు పంపిస్తే ప్రయోజనం లేదు
కేంద్రంలో బిజెపి బిసి 42% రిజర్వేషన్ అడ్డుకోవడం సరే ఏంది కాదు మోడీ బీసీ గదా అని చెబుతారు బీసీ అయినప్పుడు బీసీ రిజర్వేషన్లకు ఆమోదం ఎందుకు పార్లమెంట్లో తెలపట్లేదు ఎందుకు చట్టం చేయట్లేదు అని అన్నారు,
42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి పై పోరాటం చేయటానికి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను అఖిలపక్షంగా తీసుకువెళ్లి ఢిల్లీలో పెద్ద ఎత్తున పోరాటం చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ బీసీ సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబ మాట్లాడుతూ బిసి 42% బిల్లును అమలు కాకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని అందుకు బీసీలందరూ ఏకం కావాలని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయాలనే కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బయ్యా రాము, కనుక వెంకటేష్ ,రాయల వెంకటేశ్వర్లు ,శాఖ కార్యదర్శి ప్రతాప్, చిప్పరాజు బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు, బొల్లి రవి, తదితరులు పాల్గొన్నారు

# బీ.సీ లకు రిజర్వేషన్ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తోంది.

–రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**
తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బీ.సీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన తెలంగాణ బంద్ లో భాగంగా పాల్వంచలో బంద్ సంపూర్ణంగా జరిగింది. బంద్ కు కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు,కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో కొత్వాల మాట్లాడుతూ బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి చట్టసభలో ఆమోదించి తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దానిని తుంగలో తొక్కిందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు ఆందోళన చేస్తామని కొత్వాల అన్నారు.
ఈ కార్యక్రమాల్లో బిసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొదుమూరు సత్యనారాయణ,పాల్వంచ కన్వీనర్ రవి,కో కన్వీనర్ వేణుగోపాల్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్వంచ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూకల రంగారావు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ,బాలినేని నాగేశ్వరరావు,మహిపతి రామలింగం, బద్ది కిషోర్, పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్, బాదర్ల జోషి,కాపర్తి వెంకటాచారి, సాధం రామకృష్ణ,చింతా నాగరాజు, వై వెంకటేశ్వరరావు,ఎస్.కె చాంద్ పాషా,సందు ప్రభాకర్,డిష్ నాగేశ్వరరావు,కొమ్రరాజు విజయ్, గంధం నరసింహారావు,కాపా శ్రీను, ఓల్లపల్లి రాంబాబు,భూక్య గిరిప్రసాద్,ధర్మ సోత్ ఉపేందర్, ఎస్.కె గద్దర్ భాష,భూశెట్టి సాంబయ్య,కటుకూరి శేఖర్,నందిని, లింగం శ్రీను,కలగట్ల నాగిరెడ్డి,అడపు చిన్న వెంకటరామయ్య,మార్గం అంకయ్య, అరిగే గోపి,అజ్మీర జగదీష్,భవాని,ఇజ్జగాని రవి గౌడ్, బండి నాగరాజు,ఎస్కే సైదులు తదితరులు పాల్గొన్నారు.





# ట్రాక్టరు ఢీ. కొర్కట్పల్లి పిహెచ్సి ఉద్యోగి ని సుజాత మృతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడ్పల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగిని సుజాత విధులు హాజరై తిరిగి వలిగొండ కు వస్తున్న క్రమంలో మార్గమధ్యలో ట్రాక్టర్ ఢీకొనడం వలన అక్కడికక్కడే ప్రాణాలు వదలడం జరిగింది.
స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడు అక్కడికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# రేపల్లెవాడలో వ్యవసాయ బావులు విద్యుత్తు లైన్ ప్రమాదకరం





**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామంలో రైతుల వ్యవసాయ బావుల విద్యుత్తు లైన్ స్తంభం పై లైను ప్రమాద కరంగా మారింది. లైన్ తెగి యంగ్ లేర్ పై పడడంతో గాలికి ఊగుతూ ఎప్పుడైనా తెగిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇది వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తుందని రైతులు చెప్తున్నారు విద్యుత్ శాఖ అధికారులు తక్షణ మరమ్మతులు చేపట్టాలని అధికారులకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

# చేతివృత్తుల ద్వారా స్వావలంబన సాధించాలి.




- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసిన గిరిజన యువతకు కలెక్టర్ అభినందనలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**జిల్లా యువత చేతివృత్తులను అభ్యసించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించి, సమాజంలో స్థిర స్థానం సంపాదించగలరని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. హైదరాబాద్ లో ఎన్ ఎస్ టి ఐ %-%ఎఫ్ ఎఫ్ ఎస్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసిన ఎనిమిది మంది గిరిజన యువతను అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేతివృత్తులు ఎప్పటికీ కాలాతీతం కాని నైపుణ్యాలు. ఈ యువత మూడు నెలలపాటు కష్టపడి శిక్షణను పూర్తి చేశారు. వారి నైపుణ్యాలతో భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి అవకాశాలను పొందడమే కాకుండా ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తారు అని తెలిపారు.

ఈ శిక్షణ ద్వారా పాల్గొన్న అభ్యర్థులు ఫర్నిచర్ తయారీ, ఫిట్టింగ్స్, డిజైన్ మరియు ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లలో ప్రావీణ్యం సాధించారు. శిక్షణ పూర్తయిన తర్వాత వారికి నెలకు రూ.15,000 నుండి రూ .30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు.

అలాగే జిల్లా యంత్రాంగం తరఫున ప్రతి అభ్యర్థికి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.5,000 చొప్పున అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర యువత కూడా ఈ తరహా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ ( ఎఫ్ ఎఫ్ ఎస్ సి) రీజనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రశాంత్ పీ. ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి ఐ హైదరాబాద్ సంస్థ నిర్వహించింది. కార్యక్రమంలో ఎన్ ఎస్ టి ఐ ప్రతినిధులు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారులు, శిక్షణ పొందిన యువత పాల్గొన్నారు.

# హైకోర్టు జస్టిస్ శ్రీనివాస్ కు ఘన స్వాగతం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జే. శ్రీనివాస్ రావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి న్యాయ స్థాన ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా న్యాయస్థాన భవనంలో సీసీ కెమెరా వ్యవస్థను ప్రారంభించారు. తరువాత జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ నేతృత్వంలో బార్ అసోసియేషన్ తరఫున వివిధ అభ్యర్థనలతో కూడిన వినతిపత్రం హైకోర్టు న్యాయమూర్తి కి సమర్పించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి బార్ అసోసియేషన్ ప్రతిపాదించిన అంశాలను శ్రద్ధగా విని, సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు .జిల్లా న్యాయవాదుల సంక్షేమం, కోర్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందించాలన్న బార్ అభిప్రాయాలను పూర్తిగా సమీక్షిస్తానని హామీ ఇచ్చారు.

**వినతిపత్రంలో ప్రతిపాదించిన ప్రధాన అంశాలు:**

1. ఎస్సీ/ ఎస్టీ ( ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) కేసుల కొరకు ప్రత్యేక కోర్టు స్థాపన..
2. కుటుంబ న్యాయస్థానం ఏర్పాటు.
3. జువెనైల్ జస్టిస్ బోర్డు/కోర్టు స్థాపన.
4. అన్ని కోర్టుల్లో తగిన న్యాయ సిబ్బందిని నియమించడం.
5. కొత్త కోర్టు సముదాయం ( కోర్టు కాంప్లెక్స్ ) నిర్మాణం ప్రారంభించడం.
6. ఏజెన్సీ ప్రాంతాల కోర్టులకు రెగ్యులర్ జడ్జి నియామకం.
7. జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ ( కన్స్యూమర్ కోర్టు) ఏర్పాటు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి సరిత, సీనియర్ సివిల్ జడ్జి ఎం. రాజేందర్, కే. కిరణ్ కుమార్, కె. కవిత, జూనియర్ సివిల్ జడ్జిలు కె. సాయి శ్రీ, బి. రవికుమార్, వి. శివనాయక్, డి. కీర్తి చంద్రికా రెడ్డి, బి. భవాని, కె. సూరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ తరఫున ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్, కె. చిన్నికృష్ణతో పాటు సీనియర్, జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

# మేమేంటో మీకు ముందు ముందు తెలుస్తుంది.....

- అడగాల్సింది ఎవరు? ఇవాల్సింది ఎవరు.
- 42 శాతం ఇచ్చేవరకు లోకల్ ఎన్నికలు అవసరం లేదు
- రాజ్యాంగ సవరణ చేయాల్సిన వాళ్లే రోడ్లమీదికి రావడం విడ్డూరం.
- బిసి ల వాటా రాకపోతే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు

**పెబ్బేర్ మున్సిపాలిటీ అక్టోబర్/ 18 (సి కే న్యూస్ )**

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో బిసి జాక్ కు మద్దతుగా బీఆర్ యస్ పిలుపు మేరకు మండల పట్టణ ఆధ్వర్యం లో బంద్ కి మద్దతుగా బిఆర్ఎస్ కార్యకర్తలు పెబ్బేరు పట్టణ మొత్తం బంద్ లో పాల్గొనడం జరిగింది. సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో బైఠాయించి, 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బి.సి సంఘాల ఆధ్వర్యములో ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. విద్యా ఉద్యోగం రాజకీయం లో 42 శాతం రిజర్వేషన్ పెంచాలని, 60 శాతం ఉన్న మాకు 30 శాతం ఇస్తే ఎలా, మెమెంతో మాకంతే.. మా రిజర్వేషన్ లు డిక్లేర్ చేయడానికి మీరెవరు? 60 మంది తిండే తినిడిని , 30 మందికి వడ్డించి, తినండి అంటే ఎలా, ఇంకా ఎన్నాళ్ళు అర్ధాకలితో , సగం కడుపు కు తినమంటారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు తగ్గేది లేదు. అన్ని జెండాలు పక్కన పెట్టి ఒకటే ఎజెండా గా ముందుకెళ్లాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బి. సిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.డిల్లీలో పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవ చేశారు.దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. బి. సిలకు రిజర్వేషన్లు కల్పించే విషయములో కాంగ్రెస్,బి.జె.పిల కపట నాటకం ప్రజలు చూస్తున్నారని తగిన సమయంలో వాళ్ళు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అలాగే కెసిఆర్ ప్రభుత్వం బీసీలను గౌరవించింది కాబట్టే %దీజ% భవన్ లు కట్టించింది.%దీజ% బంధు పెట్టి కమ్మరి కుమ్మరి వడ్రంగి వడ్డెర మంగలి చాకలి కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసింది. అలాగే యాదవుల కు గొర్లు ముదిరాజ్ లకు చాప పిల్లలు ఇచ్చింది. గౌండ్లకు ప్రత్యేకంగా వైన్స్ లో వాటా ఇచ్చిన ప్రభుత్వం %ఖజ=% ప్రభుత్వం అని గుర్తు చేశారు.42 శాతం ఇప్పుడు రాకపోతే ఇంక ఎప్పుడు రాదు. అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమానికి ఐన సిద్ధం కావాలని అన్నారు.




కార్యక్రమములో %దీ=ా% మండల అధ్యక్షులు వనం రాములు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మెన్ కర్రె స్వామి %దీ=ా% ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్ మరగళ్ల రాజ శేఖర్ ఎల్లయ్య గోపి బాబు సాయి విశ్వరూపం శంకర్ నాయుడు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ %దీ=ా% నాయకులు సంతోష్ మధు వేణు రెడ్డి రవీందర్ మజీద్ శేఖర్ గౌడ్ ప్రకాష్ శంభు రాము శివ శంకర్ గౌడ్ నాగిరెడ్డి ఆనంద్ చెన్నయ్య రవి బాలస్వామి అంజి మద్దిలేటి సొప్పరి బీచుపల్లి నాగేష్ వెంకటన్న ఆనంద్ మొగులయ్య వీరస్వామి గట్టయ్య హర్ష వర్ధన్ %వీఖ% మూర్తి కొండల్ రమేష్ %వీ% రాములు యాదగిరి గౌడ్ పరమేష్ సందీప్ రెడ్డి రాఘవేందర్ మూర్తి సాయి వసంత్ రమేష్ నాయకులు %దీజ% నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ సంపూర్ణ.

**బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం.**



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. బీసీ బంద్ నిరసన
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు 2025 తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బిసి సంఘాలకు మద్దతుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో.. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాని మండలం కేంద్రంలోని కిరాణా దుకాలని, వివిధ షాపులను బంద్ చేపిస్తూ...బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో... చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, జోన్ ఇన్చార్జిలు,గ్రామ శాఖ అధ్యక్షులు, గౌడ, యాదవ, సాకలి, సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఐవీఆర్ఎస్ కాల్స్‌తో వైయస్ఆర్‌సీపీపై విష ప్రచారం

**అక్టోబర్/ 18 (సి కే న్యూస్ )** ప్రభుత్వ పెద్దల ప్రోత్సహాంతో నకిలీ మద్యం దందాలో టీడీపీ నేతలు అడ్డంగా దొరికిపోవడంతో, ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ఐవీఆర్ఎస్ కాల్స్‌తో వైయస్ఆర్‌సీపీపై తప్పుడు ప్రచారానికి చంద్రబాబు తెగబడ్డారని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వివేకా హత్యతో లింక్ చేస్తూ, నకిలీ మద్యం దందాపై ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్ చేయిస్తున్న చంద్రబాబుకు నిజంగా దీనిపై వాస్తవాలు వెల్లడి కావాలంటే సీబీఐ విచారణ కోరడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఈ దందాలో కిలారు రాజేష్, నారా లోకేష్‌ల దోపడీ వ్యవహారం బయటపడుతుందని చంద్రబాబు కంగారు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...

చంద్రబాబు నేతృత్వం లోని ప్రభుత్వం నకిలీ మద్యం రాకెట్‌ను ప్రోత్సహిస్తూ మద్యం దుకాణాలు, బార్లు, బెల్ట్‌షాప్‌ల ద్వారా పెద్ద ఎత్తున అమ్ముతోంది. ఈ విషయం కాస్తా బయటపడిపోవడం, ఈ నకిలీ మద్యం దందా వెనుక ఉన్న టీడీపీ నేతల పేర్లు వెలుగులోకి రావడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీని అసహ్యించుకుంటున్నారు. దీని నుంచి బయటపడటానికి సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌ను తెరమీదికి తీసుకువచ్చి, వైయస్ఆర్‌సీపీకి ఆ బురద అందించేందుకు సిద్దమయ్యాడు. అందులో భాగంగానే నిందితుడు జనార్ధన్‌తో మాజీ మంత్రి జోగి రమేష్‌పై తప్పుడు ఆరోపణలు చేయించాడు. ఈ విషయాలను ప్రజలు నమ్మడం లేదని తెలిసి, పదేపదే ఈ నిందను వైయస్ఆర్‌సీపీపై మోపుతూ పెద్ద ఎత్తున ప్రచారం చేయించేందుకు తెగబడ్డాడు. దీనిలో భాగంగా ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజలకు ఫోన్లు చేయించి, ముందుగా రికార్డు చేసిన మెసేజ్‌ను వారి మెదళ్ళలో జొప్పించేందుకు దిగజారుడు రాజకీయం చేస్తున్నాడు.

**ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేయడంలో చంద్రబాబు దిట్ట**

గత ఎన్నికలకు ముందు కూడా ఇలాగే ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా 'మీ భూమిని వైయస్ జగన్ లాగేసుకుంటున్నారు, మీ భూములకు రక్షణ లేదంటూ' ఒక ఫేక్ న్యూస్‌ను విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిపొందారు. తిరిగి ఇప్పుడు టీడీపీ కార్యాలయం నుంచి ప్రజలకు మళ్ళీ అటువంటి ఐవీఆర్ఎస్ కాల్స్ చేయిస్తున్నాడు. నకిలీ మద్యం దందాలో కీలక నిందితుడు జనార్ధన్‌రావు వాయిస్‌తో ఉన్న ఐవీఆర్ఎస్ కాల్స్‌లో జోగి రమేష్‌పై చేసిన ఆరోపణలను వినిపిస్తూ, నకిలీ మద్యం అంతా కూడా వైయస్ఆర్‌సీపీ వారే చేశారనే ఫేక్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. (టీడీపీ నేతలు చేయిస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్ ఆడియోను ప్రదర్శించారు) తెలుగుదేశంకు ఈ నకిలీ మద్యం దందాతో సంబంధం లేకపోతే ఎందుకు పనిగట్టుకుని పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేసి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా జనార్ధన్ వాయిస్‌తో జోగి రమేష్ పేరు చెప్పిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి.

**నాణ్యమైన లిక్కర్ అంటూ నకిలీ లిక్కర్ ఇస్తున్నాడు**

ప్రజాస్వామ్యంలో ఇటువంటి నికృష్టపు రాజకీయాలు ఒక్క చంద్రబాబు తప్ప మరెవ్వరూ చేయలేదు. చంద్రబాబు పేరు చెబితే నేడు ప్రజలకు నకిలీ మద్యం దందానే గుర్తుకు వస్తోంది. మందుబాబులకు నాణ్యమైన మద్యంను ఇస్తానంటూ ఎన్నికలకు ముందు హామీలు గుప్పించాడు. ప్రభుత్వ ఆధీనంలోని మద్యంను ప్రైవేటువారి చేతికి ఇస్తే ఇలాంటి దారుణాలే జరుగుతాయని అందరికీ తెలుసు. గత తెలుగుదేశం ప్రభుత్వంలోనూ నకిలీమద్యం తాగి అనేక మంది చనిపోయారు. నేడు అధికారంలోకి రాగానే చంద్రబాబు తన నకిలీ మద్యం దందాను ప్రారంభించాడు. నాణ్యమైన మద్యం, తక్కువ రేటుకు ఇస్తానంటూ హామీలు ఇస్తే మద్యం తాగే అలవాటు ఉన్న వారు చంద్రబాబు మాటలపై ఎంతో ఆశలు పెంచుకున్నారు. కానీ నేడు నాణ్యమైన మద్యం సంగతి పక్కకుపెట్టి, నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమ స్థాయికి తీసుకువచ్చాడు. ఈ విషయం ప్రజల ముందు బయటపడిపోవడంతో, దాని నుంచి బయట పడేందుకు తన హయాంలోనే జరిగిన వివేకా హత్యకేసు, సీబీఐ విచారణలో ఉన్న ఆ కేసుపైన కూడా తప్పుడు వక్రీకరణలు చేస్తూ ఐవీఆర్ఎస్ కాల్స్ చేయిస్తున్నాడు. ఇటువంటి ఐవీఆర్ఎస్ కాల్స్ చేసే బదులు నకిలీ మద్యం దందాపై సీబీఐ విచారణ జరిపించాలని చంద్రబాబు కోరాలని డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబు తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలి. వివేకా హత్యకేసు ఇప్పటికే సీబీఐ పరిధిలో ఉంది. నకిలీ మద్యంను, వివేకా హత్య కేసును ఎలా ముడిపెడతారు? ప్రజలను పక్కదోవ పట్టించేందుకే ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు. నకిలీ మద్యం ఏ షాప్‌ల్లో ఉందో ప్రజలను ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అడగాలి. చంద్రబాబు నకిలీ మద్యం తాగి చనిపోయిన ప్రతి ప్రాణం ఉసురు ఆయనకు తగిలితీరుతుంది.

**చంద్రబాబూ.. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాండి**

ఐవీఆర్ఎస్ కాల్స్‌లో తప్పుడు ప్రచారాలు మాని%ొ% మీకు ధైర్యం, నిజాయితీ ఉంటే మేం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. నారా లోకేష్‌తో అయినా చెప్పించండి. నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీలు బయటపడ్డ తర్వాత మీరెన్ని షాపుల్లో తనిఖీలు చేశారు? ఎన్ని నకిలీ లిక్కర్ బాటిళ్లు పట్టుకున్నారు? ఏయే షాపుల్లో గుర్తించారు? నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీల నుంచి సరఫరా చైన్ ఏంటి? ఎవరెవరు వాటిని కొన్నారు? ఏయే లిక్కర్ షాపులు అమ్మాయి? ఎక్కడెక్కడ బెల్టుషాపులకు సప్లై అయ్యాయి? ఇది బయటకు రావడం లేదంటే.. ఇదంతా మీరు నడిపించిన మాఫియా కదా? అద్దేపల్లి జనార్దన్‌ను మీరు రప్పించారా? తనే వచ్చాడా? తాను వస్తున్నట్టుగా మీకు తెలిస్తే.. ముంబై వెళ్లి ఎందుకు అరెస్టు చేయలేదు? అంతకుముందు రెడ్‌కార్నర్ నోటీసు ఎందుకు జారీచేయలేదు? పరస్పర సహకార ఒప్పందం వెనుక మతలబు ఏమిటో చెప్పాలి.

# యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పరిశీలనకు రానున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి** బోనకల్ మండల కేంద్రంలోని గోవిందాపురం ఎల్ లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను పరిశీలనకు నేడు ఆదివారం మధ్యాహ్నం 12%జూఎ% గంటల కు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

# అదిరిపోయే రేంజ్ లో రాజు గారి కంబ్యాక్





దిల్ రాజు. తెలుగు రాష్ట్రాల్లో ఈయన తెలియని వారు లేరు. డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ ను మొదలుపెట్టిన ఆయన తర్వాత నిర్మాతగా మారి, గత కొంతకాలంగా టాలీవుడ్ లోని అగ్ర నిర్మాతల్లో ఒకరిగా రాణిస్తున్నారు. దిల్ రాజు నుంచి సినిమా వస్తుందంటే ఆ సినిమా మ్యాగ్జిమమ్ హిట్ అనే పేరును సంపాదించుకున్నారు. ఆయన జడ్జిమెంట్‌కు అంత వాల్యూ ఉండేది.

**గత కొన్నాళ్లుగా పెద్దగా లక్ లేదు**

కానీ కొన్నాళ్లుగా దిల్ రాజు బ్యానర్ నుంచి వచ్చిన సినిమాలు అనుకున్న స్థాయి సక్సెస్ అందుకోవడం లేదు. రీసెంట్ టైమ్స్ లో సంక్రాంతికి వస్తున్నాం తప్పించి ఆయనకు, ఆయన బ్యానర్ కు సాలిడ్ హిట్ అనేది లేదు. ఆయనేం చేసినా పెద్దగా కలిసి రావడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా దిల్ రాజు కూడా సభా ముఖంగా ఒప్పుకుంటున్నారు.

**ఓజి కొత్త ఎనర్జీని ఇచ్చింది**


అయితే రీసెంట్ గా పవన్ కళ్యాణ్ ఓజి సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసి మళ్లీ మంచి సక్సెస్ ను అందుకున్న దిల్ రాజు, ఆ సినిమా తనకు కొత్త ఎనర్జీని ఇచ్చిందని కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ ఎనర్జీతోనే దిల్ రాజు ఇప్పుడు వరుస సినిమాలను లైన్ లో పెడుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఈసారి దిల్ రాజు లైన్ లో పెడుతుంది కేవలం తెలుగు ప్రాజెక్టులు మాత్రమే కాదు, వివిధ ఇండస్ట్రీల నుంచి స్టార్ హీరోలతో రాజు గారు సినిమాలు చేయబోతున్నారని తెలుస్తోంది.

**మరోసారి రిస్క్ చేస్తున్న దిల్ రాజు**

తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాలను తీయాలని ప్రయత్నిస్తున్న దిల్ రాజు, కోలీవుడ్ లో అజిత్ తో సినిమా తీయాలని చూస్తున్నారట. అవి మాత్రమే కాకుండా బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ తో సంక్రాంతికి వస్తున్నాంను రీమేక్ చేయడంతో పాటూ, సల్మాన్ ఖాన్ తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో జెర్సీ, హిట్ ది ఫస్ట్ కేస్ సినిమాలతో నిర్మాతగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి ఆ సినిమాలతో డిజప్పాయింట్ అయిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి బాలీవుడ్ వైపు కన్నేశారని, ఈసారి ఎలాగైనా అక్కడ సక్సెస్ అందుకోవాలని దిల్ రాజు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈసారైనా రాజు గారి రిస్క్ కు తగ్గ ఫలితం వస్తుందేమో చూడాలి.



# కుర్రాళ్లలో హీట్ పుట్టిస్తున్న ఆయేషా శర్మ!



ప్రస్తుతకాలంలో చాలా మంది సెలబ్రిటీలు తమ అందంతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా బికినీ అందాలతో రచ్చ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తమ అందంతో మరొకసారి ప్రేక్షకులను అలరిస్తూ ఆడియన్స్ లో హీట్ పుట్టించడానికి సిద్ధం అయ్యింది ఆయేషా శర్మ. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసిన ఈమె అందులో బికినీ అందాలతో అద్దం ముందు నిలబడి సెల్ఫీ ఫోటోలను షేర్ చేసింది.. తాజాగా ఆయేషా శర్మ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి కుర్రాళ్ళు హీటెక్కిపోతున్నాం అంటూ సరదాగా కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయేషాకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఆయేషా శర్మ 1992 జనవరి 25న బీహార్ భాగల్పూర్ లో జన్మించింది. ఈమె తండ్రి ప్రముఖ రాజకీయ నేత అజిత్ శర్మ కాగా.. సోదరి ప్రముఖ హీరోయిన్ నేహా శర్మ. ఆయేషా శర్మ విషయానికి వస్తే.. ఉత్తరప్రదేశ్ లోని నోయిడా లోని కాలేజీలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈమె.. చదువుకునే సమయంలోనే మోడల్గా తన కెరీర్ ను ప్రారంభించింది. అదే సమయంలో పలు బ్రాండ్లను ప్రమోట్ చేసి ప్రమోటర్గా మారింది. ముఖ్యంగా లాక్మే, పెప్సీ క్యాంపస్ మాస్ తో పాటు కొన్ని ప్రసిద్ధ బ్రాండ్లకి కూడా పనిచేసింది. అంతేకాదు 2016లో కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్స్ లో ఒకరిగా కనిపించి తన ఉనికిని చాటుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఆయేషా శర్మ సినిమాల విషయానికి వస్తే.. 2018లో వచ్చిన సత్యమేవ జయతే అనే చిత్రం ద్వారా హిందీ పరిశ్రమకు అరంగేట్రం చేసింది. విజిలెంట్ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా వచ్చిన ఈ చిత్రానికి మిలాప్ జవేరి దర్శకత్వం వహించారు. టి- సిరీస్ బ్యానర్ పై వచ్చిన ఈ చిత్రంలో మనోజ్ బాజ్ పాయ్, జాన్ అబ్రహం నటించారు. వీరితోపాటు ఆయేషా శర్మ , అమృత ఖాన్విల్కర్, మనీష్ చౌదరి కూడా నటించారు. 2018 ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ సినిమా విమర్శకుల నుండి మిశ్రమ స్పందన అందుకుంది.ఈ ఒక్క చిత్రంలోనే నటించిన ఈమె 2022లో ఒక వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత మళ్లీ వెండితెరపై కనిపించలేదు. కానీ పలు మ్యూజిక్ వీడియోలలో కనిపించి సందడి చేసింది. 2016 లో వచ్చిన ఇక్ వారి మ్యూజిక్ వీడియోలో తొలిసారి కనిపించిన ఈమె.. 2023లో తేరా హోకే నచ్దా ఫిరా అనే మ్యూజిక్ వీడియో లో చివరిసారిగా కనిపించింది. ఇప్పుడు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఇలా గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ.